క్లుప్తంగా

తిరుమలగిరిలో ఉచిత వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హైద రాబాద్ యశోద ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి కోటాచలం సందర్శించి మాట్లా డారు. మారుమూల ప్రాంతాల్లో కార్పొరేట్ ఆసుపత్రులు ఇలాంటి ఉచిత వైద్యశిబిరం నిర్వహించడంతో ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మం దులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యా ధికారిణి మల్లెల వందన, డాక్టర్లు సోయాబ్, ప్రత్యూష, రత్నమాల, సీహెచ్ఓ బిచ్చునాయక్ తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట : పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాలకు గాను ప్రజలకు అత్యవసర సేవలు అందించడంలో భాగంగా మున్సిపల్ కార్యా లయంలో హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామాను జులరెడ్డి బుధవారం తెలిపారు. సహాయం కోసం 14420, 08684 220049కు ఫోన్ చేయాలని అన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అర్వపల్లి : హరితహారం కార్యక్రమంలో భాగం గా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావర ణాన్ని కాపాడాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని రామ న్నగూడెంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథ కాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు ఉపాధిహామీ పనులపై సోషల్ ఆడిట్ సభ

మద్దిరాల : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నేడు ఉపాధిహామీ పనులపై జరిగే సోషల్ ఆడిట్ సభలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నాలని ఎంపీడీఓ రాజేష్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ దినోత్సవం



ఛత్రపతి సాహూమహరాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

అర్వపల్లి : మండల కేంద్రంలో రిజర్వేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బీఎస్పీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహూమహరాజ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాటాడారు.. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఛత్రపతి సాహూ మహరాజ్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమం లో బీఎస్పీ మండల ఇన్‌చార్జ్ చెరుకుపల్లి లక్ష్మణ్, జిల్లా ఈసీ సభ్యుడు దాసరి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు మల్లెపాక వెంకటేష్, ఉపాధ్యక్షురాలు కమటం శోభాబాయ్, ఎర్ర రాంబాబు, మరికంటి మనీషా, ఈదుల యాద గిరి, కొండగడుపుల నవీన్ పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

సూర్యాపేట రూరల్ : మండలంలో కొత్త పాస్‌పుస్తకాలు పొందిన రైతులు, ఇప్పటి వరకు రైతు బీమాకు అర్హత కలిగి ఉండి దర ఖాస్తు చేసుకోని రైతులు బీమా పథకానికి దర ఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జానిమియా కోరారు. బుధవారం మండల పరిధిలోని కేసారం రైతు వేదికల్లో రైతుబీమా దరఖాస్తులను ఆయన స్వీకరించి మాట్లాడారు. దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5చివరి తేదీ అన్నారు. కార్యక్రమంలో ఏఈఓ ముత్తయ్య, రైతులు పల్లపు శ్రీశైలం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో పత్తి పంటకు జీవం

- వానలు పడక ఆందోళన చెందిన రైతులకు ఊరటనిస్తున్న ముసురు

పెన్‌పహాడ్ : మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు పత్తి పంటకు జీవం పోసినట్లయింది. వానాకాలం ప్రారంభం నుంచి వర్షం సరిగా కురవలేదు. అప్పుడ ప్పుడు కురిసిన చిరుజల్లులకు రైతులు కొన్నిచోట్ల విత్తనాలు వేసుకున్నారు. అనంతరం వర్షం ముఖం చాటేయడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. కొన్ని ప్రాంతాల్లో మరోసారి విత్తుకోవాల్సి వచ్చింది. ఈ తరుణంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షం రైతులకు ఊరట కలిగించింది. మండలంలో కురుస్తున్నవి చిరు జల్లులే అయినా.. ఎడతెరపి లేకుండా పడుతుండ డంతో పత్తి పంటకు జీవం పోసినట్లయిందని రైతు లు అంటున్నారు. మరోవైపు ముసురును సైతం



మాచారంలో సాగవుతున్న పత్తి పంట

లెక్క చేయకుండా కూలీలు, రైతులు, ట్రాక్టర్ల యాజమానులు పొలం పనుల్లో బిజీగా ఉన్నారు. ఏటా వర్షాకాలంలో మండలంలో పత్తిసాగు అధికం గా సాగవుతుంది. మొదటగా కురిసిన వర్షానికే రైతు లు పత్తి విత్తుకున్నారు. కొన్ని మొలకెత్తినా వర్షం లేక పంట ఆశించిన స్థాయిలో ఎదగలేదు. దీంతో ఆం దోళన చెందిన రైతులకు ఇటీవల కురుస్తున్న వర్షాలు ఆనందాన్ని కలిగిస్తున్నాయి.

రైతులకు ఉపయోగం



మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులకు మేలు కలుగుతుంది. పత్తి పంటకు జీవం పోసినట్లయింది. వరి సాగు వేగవంతమైంది. వర్షం ఇలాగే కురిస్తే చెరువులు, కుంటల్లోకి నీరు చేరుతుంది. సాగు విస్తీర్ణం పెరుగుతుంది.

– బి. కృష్ణసందీప్, మండల వ్యవసాయ అధికారి

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

సూర్యాపేట : పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రె స్ నాయకుడు గోపగాని వేణుధర్ బుధవారం స్థానికంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జాటోత్ రమేష్, చింత రవి, నాగభూషణాచారి, ఎల్లయ్య, చినవెంకన్న, శ్రీను తదితరులు ఉన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

ఊరూరా పీర్ల పండుగ



తిమ్మాపురంలో పీర్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మా పురం, కాసర్లపహాడ్, కొమ్మాల, కోడూరు, బొల్లంప ల్లి తదితర గ్రామాల్లో పీర్ల పండుగ ఉత్సవాలు వైభ వంగా జరుగుతున్నాయి. బుధవారం తిమ్మాపురం తో పాటు వివిధ గ్రామాల్లో వర్షంలోనే హిందూ, ముస్లింలు కలిసి వివిధ పేర్లతో పిలువబడే పీర్లను ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఇంటిం టికి నీళ్లారబోసి దట్టీలు కట్టారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

నాగారం : మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుంచి అనుమతులు లేకుండా జరు గుతున్న ఇసుక అక్రమ రవాణాను వెంటనే అరిక ట్టాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పేరబోయినగూడెంలోని బిక్కేరు వాగును సందర్శించి మాట్లాడారు. మూడు ఫీట్లు తోడాల్సిన ఇసుకను కాంట్రాక్టర్ 25నుంచి 30ఫీట్లు తవ్వుతున్నాడని, దీంతో భూగర్భ జలాలు అడుగం టి ఈ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉంద న్నారు. ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ నాయకులు బిక్కేరువాగు నుంచి రోజుకు వంద లాది లారీలలో అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రైవేట్‌గా హైదరాబాద్‌లో వేలాది రూపాయాలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులు వారిపై



మాట్లాడుతున్న అన్నెపర్తి జ్ఞానసుందర్

అక్రమంగా పోలీసులతో కేసులు పెట్టిస్తున్నారని, తుంగతుర్తి నియోజకవర్గంలో అక్రమాలు, అవినీతి రాజ్యమేలుతుందని ప్రజలు, ప్రజాస్వామిక వాదు లు గమనించి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తగిన బుద్ధిచెప్పాలని కోరారు. ఆయనతో వెంట కాంగ్రెస్ నాయకులు కడారి సందీప్‌యాదవ్, మధు, వెలుగు భరత్ తదితరులు ఉన్నారు.

21వ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల సమ్మె

ఆత్మకూరు (ఎస్) : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న తాము 20రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం పనికి తగిన వేతనం ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం మండల నాయకులు బండారు సైదులు, పీటర్, ప్ర సాద్, శ్రీను, జలంధర్, అంజయ్య, కనకమ్మ, సం ధ్య, యాదమ్మ, నాగయ్య, వెంకన్న, అశోక్ ఉన్నారు.



ఆత్మకూర్‌లో సమ్మెలో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు



చివ్వెంలలో..

పంచాయతీ కార్మికుల భిక్షాటన

పెన్‌పహాడ్ : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం భిక్షాటన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభు త్వం తమ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రణపంగ వెంకన్న, నర్సయ్య, ఎల్లమ్మ, మట్టయ్య, పాండురంగయ్య, బాలాజీ, బాబు, హుస్సేన్, నాగయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో జీపీ కార్మికుల నిరసన

అర్వపల్లి : తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిర వధిక సమ్మె బుధవారం 21వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో భాగంగా కార్మికులు ఎంపీడీఓ కార్యా లయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, శ్రీశైలం, గుగు లోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ పాల్గొన్నారు.

చివ్వెంల : పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపడుతున్న సమ్మె బుధ వారం 21వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి వెంటనే తమ న్యాయమైన సమస్యలను పరిష్కరిం చాలని కోరారు. కార్యక్రమంలో సాగర్, కృష్ణ, రాం బాబు, ఉప్పలయ్య, మోహన్, సురేష్, ఈదయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన

తిరుమలగిరి (తుంగతుర్తి) : తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు బుధ వారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యా లయం ఎదుట మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ ఉద్యోగాలను క్రమ బద్ధీకరించాలని కోరారు. కార్యక్రమంలో దూపటి బక్కయ్య, యాకయ్య, రాజు, నాగయ్య, శోభ, ప్రభు, వెంకన్న, యాదగిరి పాల్గొన్నారు.

నూతనకల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్య లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కారోబార్ల సంఘం జిల్లా నాయకుడు నకిరేకంటి శం భయ్య కోరారు. బుధవారం మండలంలోని ఎంపీ డీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మాట్లా డారు. 21రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కనీస వేతనం చట్ట ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలను చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. నాలుగు రోజులగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు ధరించి పం చాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో వర్షంలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు

సూర్యాపేట-జనగామ రూట్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సులు

అర్వపల్లి: సూర్యాపేట –జనగామ 365బీ రూట్‌లో ఎట్టకేలకు ఎక్స్‌ప్రెస్ బస్సులు మొదలయ్యాయి. సూర్యాపేట డిపో నుంచి ఒకటి, జనగామ డిపో నుంచి ఒకటి చొప్పున రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులను బుధవారం ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. సూర్యాపేట డిపో బస్సు ఉదయం 8 గంటలకు డిపో నుంచి బయలు దేరి అర్వపల్లి మీదుగా 9 గం టలకు తిరుమలగిరి చేరుకుంటుంది. అక్కడి నుంచి జనగామ డిపోకు 10 గంటలకు చేరుకొని అరగంట పాటు అక్కడ ఆగి తిరిగి 10-30 గంటలకు అక్కడి నుంచిబయలు దేరి 11-30కు తిరుమలగిరికి, సూర్యాపేటకు మధ్యాహ్నం 12-30కు చేరుకుంటుం ది. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపే టలో బయలు దేరి అర్వపల్లి, తిరుమలగిరి మీదుగా 3గంటలకు జనగామ చేరుకుంటుంది. తిరిగి 3-30 గంటలకు అక్కడ బయలు దేరి సాయంత్రం 5-30 గంటలకు సూర్యాపేట డిపోకు చేరుతుంది. అలాగే జనగామ డిపో బస్సు ఉదయం 8గంటలకు జన గామలో బయలు దేరి 9గంటలకు తిరుమలగిరి, 10 గంటలకు సూర్యాపేట చేరుకుంటుంది. తిరిగి 10-30 గంటలకు బయయలుదేరి అర్వపల్లి, తిరు మలగిరి మీదుగా 12-30కి జనగామ చేరుతుంది. మళ్లీ అక్కడ మధ్యాహ్నం ఒంటి గంటకు బయలు దేరి 3గంటలకు సూర్యాపేట చేరుకొని, తిరిగి 3-30గంటలకు సూర్యాపేటలో బయలు దేరి సాయంత్రం 5-30గంటలకు జనగామ చేరుకుంటుం ది. వివరాలను సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ తెలిపారు. ఈ రెండు బస్సులు తిమ్మాపురం, అర్వపల్లి, నాగారం, తిరుమల గిరి, మొండ్రాయి, దేవరుప్పల, సింగరాజుపల్లి గ్రామా ల్లో ఆగుతాయని చెప్పారు. ప్రజలు ఈ ఎక్స్‌ప్రెస్ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ బస్సులలో సూర్యాపేట నుంచి జనగామకు రూ.140 చార్జి ఉంటుందని పేర్కొన్నారు.

రూ.15వేల వేతనం చెల్లించాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గురూజీ

సూర్యాపేట రూరల్ : జిల్లా కేంద్రంలో మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్పీలకు రూ.15వేల వేతనం ఇవ్వాలని కోరుతూ తెలంగాణ మెప్మా రిసోర్స్‌పర్సన్స్ యూనియన్ బీఆర్‌టీయూ అను బంధం ఆధ్వర్యంలో బుధవారం మండల తహ సీల్దార్ వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెం పటి గురూజీ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకంలో భాగస్వాములవుతున్న ఆర్పీలు చాలిచాలనీ వేతనాలతో ఇబ్బందులు పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడగకుండానే అందరి సమస్యలు పరిష్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెప్మా ఆర్పీల వేతన సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పీల యూనియన్ అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి, కార్యదర్శి కోలా మంగ, మంత్రాల పద్మ, లక్ష్మీ ప్రియ, విజయ, కవిత, కప్పల పద్మ, పల్స విజయ, శ్రీవిద్య, శకుంతల, జానమ్మ, సంధ్యారాణి, వనిత, సరిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

సంపత్ వనాల ఏర్పాటుకు స్థల పరిశీలన

పెన్‌పహాడ్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న సంపత్ వనాల ఏర్పాటు కోసం ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ స్థల పరిశీలన చేశారు. బుధ వారం మండల పరిధిలోని దోసపహాడ్, నాగులప హాడ్ గ్రామాల పరిధిలోని ఎస్ఎస్పీ కాల్వలకు వనాల ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించిన అనం తరం ఆయన మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని వనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వారం రోజుల నుంచి కురు స్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండి దోమ లు, ఈగల నివారణ కోసం చర్యలు చేపట్టి వ్యాధుల బారిన నుంచి కాపాడుకోవాలని సూచించారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు గ్రామాల్లో మురికినీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్‌ను



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఉపయోగించి దోమల నివారణకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట సర్పంచ్‌లు దొంగరి సుధాక ర్, రాయిలి లక్ష్మి, పీఆర్ఏఈ గోపి, ఎస్ఎస్పీ ఏఈ పాండునాయక్, ఎంపీఓ నరేష్, ఏపీఓ రవి, ఈసీ ఏకస్వామి, దొంగరి యుగేందర్, పంచాయతీ కార్య దర్శి సతీష్, ఫీల్డ్‌అసిస్టెంట్ కొండేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నాగారం : మండల పరిధిలోని పసునూర్ గ్రామం లో గల శ్రీభ్రమరాంబిక-మల్లికార్జునస్వామి దేవాలయ పునఃప్రతిష్ఠ జరిగి 47 రోజులు పూర్తైన సందర్భంగా ఆలయంలో భక్తులు బుధవారం స్వామివారికి 107 శంఖాలతో అభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి విజయ్ శర్మ మాట్లాడుతూ.. గ్రామంలో నూతనంగా నిర్మిం చిన శ్రీ భ్రమరాంబికమల్లికార్జున స్వామి ఆలయం లో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన రోజు నుంచి నేటి వరకు 47రోజుల పాటు భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి దీక్ష విరమించుకున్న సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాదిల రమేష్‌శోభ, చిత్తలూరు వెంకన్నరజిత, నల్లగంటి సోమయ్యవెం కటమ్మ, నల్లగంటి మల్లయ్యరమ, కుంభం భిక్షంల లిత, మామిడి శోభన్‌విజయ, పాదిల లక్ష్మణ్‌జ్యోతి, పాదిల ప్రశాంత్‌వసంత దంపతులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై నాట్లు వేసి నిరసన

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని ఖోక్యా నాయక్ తండా గ్రామ పంచాయతీ ఆవాస ప్రాంత మైన గుండ్లబండ్ల తండాకు వెళ్లే ప్రధాన రహదారి బురదమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడు తుండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డుపై నాట్లు వేసి బుధవారం నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ మాట్లా డుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలైనా తండాలకు బీటీ రోడ్డు లేకపోవ డంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభు త్వం స్పందించి బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో మండల కిసాన్‌సెల్ చైర్మన్ దాచేపల్లి వీరశేఖరయ్య, ఎండీ.హఫీజ్, ప్రేమ్‌ప్రసాద్, జమ్మి లాల్, సర్పంచ్ హైమావతిరామోజీ, భాస్కర్, నాగేందర్, ఉపేందర్, శ్రీను, వెంకన్న, ప్రభాకర్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



బురదమయంగా మారిన రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట క్రైం : కొద్దిరోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ రాజశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తం గా కురుస్తున్న వర్షాలతో వాగులు, కాలువలు ఉధృ తంగా ప్రవహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరు కూడా దాటే ప్రయత్నం చేయరాదని సూచిం చారు. ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100డ యల్ చేసి సమాచారం అందించాలన్నారు.

తుంగతుర్తి : వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేరకర్లతో మాట్లాడారు. మండలంలో భారీగా వర్షాలకు కురుస్తున్నందున ప్రజలు విద్యుత్ వైర్లను కాని స్తంభాలని కాని తగల కూడదని, చెరువులు, కుంటలు అలుగువేస్తునం దున్న చేపల వేటలకు వెళ్లోదని హెచ్చరించారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోని రుద్రమ్మ చెరువు అలుగుపోస్తుండడంతో చెరువు కింద ఉన్న వెలుగుపల్లి, కేశవపురం, అన్నారం, సం గెం గ్రామాల ప్రజలు వాగులు దాటడానికి ప్రయ త్నం చేయరాదని అన్నారు.

మద్దిరాల : వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఎస్ఐ ఏ.రవీందర్ అన్నారు. బుధ వారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రానున్న రెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు విద్యుత్ వైర్లను కాని స్తంభా లను కాని తగలకూడ దని, చెరువులు, కుంటలు అలుగుపోస్తునందున్న చేపలు వేటలకు వెళ్లోదన్నారు.

వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

నాగారం : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలకుంట్ల బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభలో కేంద్రం తెచ్చిన ఎస్టీ రాజ్యాంగ 5వ సవరణ బిల్లుపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లోని వాల్మీకి బోయ వడ్డెర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేయడం హర్షనీయమ న్నారు. రాష్ట్రంలోని వడ్డెర కులాన్ని ఎన్నో ఏళ్లుగా ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నా స్పం దించడంలేదన్నారు. కేసీఆర్ ప్రస్తుత తన ప్రభు త్వంలోనైనా వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చా లని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు ఉపేందర్, నాయకులు వరికుప్పల నవీన్, ఆలకుంట్ల శంకర్, సురేష్, గొలుసుల మహేష్, శివ రాత్రి నాగరాజు, శివరాత్రి రాజేష్ పాల్గొన్నారు.

మహిళలపై దాడి హేయమైన చర్య

భానుపురి (సూర్యాపేట) : దేశంలో క్రైస్తవ మహిళ లపై దాడి హేయమైన చర్య అని పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చైర్మన్ మామిడి సామ్సన్, తెలంగాణ బాప్టిస్ట్ కన్వెన్షన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభుదాసు అన్నారు. మణిపూర్‌లో క్రైస్తవులపై దాడిని నిరసి స్తూ బుధవారం పట్టణంలో జిల్లా పాస్టర్స్, క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో సామూహిక అత్యాచారాలు జరగడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుం డా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు పూర్ణ శశికాంత్, పాస్టర్స్ ఫెలోషిప్ నియోజకవర్గ అధ్యక్షుడు మీసాల గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు మీసాల ప్రభుదాసు, పాస్టర్లు జకాబు, సామ్యూల్, కిరణ్, బాబురావు, కరుణాకర్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా, డీఏపీ

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని దురాజ్‌పల్లి, జి.తిర్మలగిరి, వట్టిఖమ్మం పహాడ్, బి.చందుపట్ల గ్రామాల్లోని పీఏసీఎస్ కేంద్ర ంలో యూరియా, డీఏపీ, గుళికలు అందుబాటులో ఉన్నట్లు పీఏసీఎస్ సీఈఓ జూలకంటి శ్యాంసుందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రెండు రోజులు వయోవృద్ధుల అప్పిలేట్ ట్రిబ్యునల్

- కలెక్టర్ వెంకట్రావు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : వయో వృద్ధులు, తల్లిదండ్రుల పోషణపై అప్పిలేట్ ట్రిబ్యునల్ వారం లో రెండు రోజులు ప్రతి బుధ,శని వారం నిర్వహిస్తా మని కలెక్టర్ ఎస్. వెంకట్రావు వెల్లడించారు. బుధ వారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో తల్లిదండ్రు లు, వయోవృద్ధుల పోషణ , సంక్షేమ చట్టం-2007 పై అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ నిర్వ హణపై ట్రిబ్యునల్ (ఆర్‌డీఓ) ఇచ్చిన ఉత్తర్వులు నచ్చని వారు అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను సంప్రదించవ చ్చని సూచించారు. అందిన ఫిర్యాదులకు సంబం ధించిన కేసు విచారణ నిర్వహించి ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ విచారణలో జిల్లా సం క్షేమ అధికారి జ్యోతి పద్మ, ఫిర్యాదు దారులు, ప్రతి వాదులు పాల్గొన్నారు.



విచారణ చేస్తున్న కలెక్టర్ వెంకట్రావు

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంగారావు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలు కొనసాగిస్తు న్నామని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు తెలిపారు. సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ సూర్యాపేట డివిజన్ కమిటీ సభ్యుడు సయ్యద్ ప్రజాపంథా జిల్లా ప్రధాన కార్య దర్శి కొత్తపల్లి శివకుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. బుధవారం సూర్యాపేట జిల్లా కార్యాల యంలో ఆయనకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపంథా పార్టీలో చేరికలతో మరింత ఉత్సాహంతో ప్రజా ఉద్యమాలను ముం దుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం ఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు గోకినేపల్లి వెం కటేశ్వర రావు, గుర్రం అచ్చయ్య, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

పొంగిన వాగులు.. అలుగుపోస్తున్న చెరువులు, కుంటలు

అర్వపల్లి : వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం కూడా ఉదయం నుంచి రాత్రి వరకు వర్షం ఆగకుండా కురిసింది. దీంతో అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పాఠశాలలు జలమయమయ్యాయి. తిమ్మాపురం-సంగెం రహదారిపై వాగు పొంగి ప్రవ హిస్తుండటంతో మూడు రోజులుగా రాకపోకలు నిలిచిపోయి సమీపంలోని గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నూతనకల్లు : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో చెరువులు కుంటలు పూర్తిస్థాయిలో నిండి అలుగులు పోస్తున్నాయి. ఎర్ర పహాడ్‌లో చెట్టుకూలి విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ స్తంభాలు నేలకూలి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

తుంగతుర్తి : మూడురోజులుగా మండలంలో కురు స్తున్న వర్షాలతో ఆయా గ్రామాల్లోని చెరువులు, కుం టలు బుధవారం నిండి ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. మండలంలోని రుద్రమ్మ చెరువు, తుంగతు ర్తి, వెలుగుపల్లి, కొత్తగూడెం, రావులపల్లి, వెంపటి చెరువులు నిండి అలుగులు పోస్తున్నాయి.

మద్దిరాల : వర్షానికి మండల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బుధవారం చెరువులు, కుంటలు నిండి అలుగులు పోస్తున్నాయి.



తుంగతుర్తి : వెలుగుపల్లిలో ఉధృతంగా ప్రవహిస్తున్న చిత్తలూరిబంధం వాగు